కథనం :

జరిమానా

బి. ఎస్. రాములు

నర్సయ్య ఆవూరికొచ్చి వారంగడిచిపోయింది. వాళ్ళవూళ్ళో పోలీసు గాలింపు చర్యలు ఎక్కువగావడంతో దూరపు బంధువులైన వాళ్ళయింటికి వచ్చి చేరుకున్నాడు.

ఎక్కువ రాకపోకలు లేకపోయినా రాకరాకవచ్చినందుకు [ఆప్యాయంగా ఆద రించిందిరాజక్క. బావరోజూ పొద్దున్నేపనికి వెళ్తుంటాడు. సాయంత్రం యింటికి చేరుతుంటాడు.

ఉదయం లేచివెళ్ళి కాలకృత్యాలు తీర్చుకుని పొలాలగట్ల వెంటపోతూపోతూ, వస్తూవస్తూ, ఆవూరివాళ్ళతో మాటకలిపి స్నేహంచేస్తూ స్నానంచేసి యింటికి చేరే సరికి తిండివేళవుతుంది.

తిన్నాకవోసారి బజారుకలయదిరిగి మాటల్లోపడి పగటినిద్రకు యింటికిచేరు తాడు. సాయంత్రం బావవచ్చాక మళ్ళీ ఆవాడలో ముచ్చట్లునడుస్తాయి. మధ్యనెపుడో లేచి నిద్రొస్తుందని వెళ్ళిపోతాడుబావ. రాత్రిపొద్దుపోయేదాక ముచ్చట్లుబెట్టి నిద్ర పోవడం నర్సయ్యకు ఈవారంనించి దినచర్యగా మారింది. ఈవారంలో, చెత్తాచెదారం పేరుకుపోయిన ఆయింటిచుట్టు, వూడ్చి, మొగంపోసి, కంపకొట్టి శుభ్రంచేశాడు.

కులాలు, మతాలు పోవాలనే ముందుషరతు (ప్రీకండిషన్) పెడితే ఇవాళ్టి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, గడ్చరోలీ, తూర్పుగోదావరి, శ్రీకాకుళపోరాటాలు ఇంత ఉధృతంగా ముందుకు వచ్చి వుండేవిగావు.

కాబట్టివైరుధ్యాల పుట్టగావున్న హేతువాద ఉద్యమ కార్యక్రమాన్ని, ఆచరణను విప్లవాభిమానులు నిశితంగా పరిశీలించాల్సివుంది. విప్లవాభిమానులను ముఖ్యంగా యువతరాన్ని గందరగోళపర్చడానికి వారుచేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టాల్సి వుంది. రివిజనిస్టులు, మార్క్సిస్టు వ్యతిరేకులు, విప్లవపదజాలంచాటున పోరాట మార్గానుండి యువకులను మళ్ళించడానికి తీవ్రంగా కృషిచేస్తున్నపుడు విప్లవోద్య మాన్ని కాపాడుకోవడానికి ఈ చర్చను ఇంకా ముందుకు కొనసాగించమని మిత్రు లను కోరుతున్నాను.

(ఈ వ్యాసంలోవుదహరించబడిన కొటేషన్లు 'హేతువాదం' మార్చి 84, ఏప్రిల్ 84 సంచికలనుండి తీసుకోబడ్డాయి క్రింది గీతలు నావి)

నిన్నటిదాకా తన విషయంలో మౌనంగావున్న రాజక్క 'బావతోటి పనికి పోతేంది? వుత్తగయింట్లవుంటె ఏమస్తదిర? అంగిలాగు పూర్తిగపాడైనయి. నీకే అక్కరకస్తయిగద' అని అన్నది.

రాజక్కమాటల్లో అబద్ధం ఏమీలేదు. వారంరోజుల్నుండి కూర్చుండి తింటు న్నాడన్న అక్కసుకూడాలేదు. ఎంతో ఆలోచించి ఆప్యాయంగానే చెప్పింది.

ఆమాటలు నర్సయ్యను మరొకలాగా బాధించాయి, నిజం చెప్పాలంటే తాను గత ఆరునెలల్నించి ఒక డ్రెస్సుకుట్టించు కోవాలనుకుంటున్నాడు. ఆర్థికంగా పైసలు బాటు దొరకడంలేదు. తనమీదమోపబడ్డ కేసులకోసం కోర్టులచుట్టూ తిరగడంతోనే సరిపోయింది. అక్టోబరు నవంబరునెలల్లో సారాపోరాటం ఉధృతం చేయడంతో ఎంత తప్పుకు తిరిగినా పోలీసుల బారినుంచి తప్పించుకు పోలేకపోయాడు. పాత కేసులకు హాజరివ్వడానికి కోర్టుకువెళ్ళినపుడు కోర్టు ఆవరణలోనే అరెస్టుచేసి వారం రోజులు తీవ్రంగాహింసించి కేసుపెట్టి జైలుకుతోలారు.

మళ్ళీ బెయిలుమంజూరయి జమానతుదార్లుదొరికి బయటకి వచ్చేసరికి అయిదు వందలు అప్పుపెరిగింది. కొట్టకుండావుండేందుకని రెండువందలు అమీనుకిచ్చాడు తండ్రి. తాను అలాంటిపనులుచేయద్దని ఎంతమొత్తుకున్నా 'యివ్వయివ్వ' అంటూనే యిచ్చాడు తండ్రి.

డ్రెస్సుకుట్టించుకుంటే అప్పు పెరగడమేనని వూర్కొన్నాడు. అలా వెళ్ళదీస్తు న్నాడు. మళ్ళీ యింతలో కోర్టుకుకేసుహాజరుకై వెళాల్సివుంది. ఈడ్రెస్సుమరీపాడయి పోయింది. పైంటుమోకాళ్ళమీద రంగువెలిసిపోయింది. కుట్లు ఎక్కడికక్కడ వూడి పోతున్నాయి.

రాజక్క అన్నదివాస్తవమే. కాని నర్సయ్య తెగబాధపడి పోతున్నాడు. ఇంటి పట్టునవుండి కొద్దికాలమైనా బావలాగా తృప్తిగా బతకగలిగితే ఎంతబాగుండు? కాని! పోరాటం చేయనిదే బ్రతకలేని స్థితి.

ఎందుకో గతమంతా కళ్ళముందు కదిలింది. ఓ పన్నెండుమంది యువకులుకలిసి ఆరేళ్ళకిత్రం ఆవూళ్ళో సంగంపెట్టి రైతుకూలీలను సమీకరించారు. అలాదూరంనించి ఆసక్తిగాచూసేనర్సయ్య కొన్నాళ్ళకు సంగానికే అంటుకుపోయాడు. నాడు రెండు రూపాయలున్న స్త్రీలకూలి నేడు ఏడురూపాయలకు, మూడురూపాయలున్న మగకూలి

689

పన్నెండురూపాయలకు పెరిగింది. ఆరువందలున్న పాలేరుజీతాలు నేడు వయస్సుల వారీగా పద్దెనిమిదినించి యిరవైఎనిమిదివందలదాకా పెరిగింది.

పదిహేడేళ్ళ నర్సయ్య వయస్సు యిరవైమూడేళ్ళకు పెరిగింది. తొలుత మొదలుపెట్టినవాళ్ళల్లో రంగయ్య సంగంలో చురుకుగా పనిచేయడం మానుకుని. పోలీసుల నిర్బంధానికి భయపడి పారిపోయి వేరేతాలూకాలో ఏదోపనిచేసుకుని బతుకుతున్నాడు.

శాలోల్ల వెంకటయ్య మాదిగోల్ల రాజయ్య యూజీకి వెళ్ళిపోయి రెండేండ్లవుతోంది.

నర్సయ్యకూడా ఎన్నోసార్లు యూజీకి వెళ్ళిపోవాలని అనుకొన్నాడు. ఎందుకోగాని అలానేవుండిపోయాడు. నేడు ఆవూళ్ళో సంగంప్రధానబాధ్యులైన అయిదుగురిలో ఒకడు. వాస్తవంచెప్పాలంటే ఆ అయిదుగురిలో ఎన్నుకోబడని కార్యదర్శి నర్సయ్య.

అందువల్ల పనిఒత్తిడి, పోలీసుఒత్తిడి పెరుగుతున్నది ప్రస్తుతం అటోయిటో తేల్చుకోవాల్సిన పరిస్థితి. ఈస్థితిలో పూర్తిగా సంగంబాధ్యతలు తప్పుకుని ఆవూళ్ళో బతకగలగటం అసంభవం. యూజీకి వెళ్ళడానికి తయారవుతున్నా తండ్రి పెళ్ళిచేసుకొమ్మని పోరుపెడుతున్నాడు. నర్సయ్యను మనస్సు ఏమూల పీకుతుందో ఏమో సందిగ్ధంలో పడిపోయాడు.

ప్రస్తుతస్థితిలో జీవితంలో పెళ్ళిచేసుకొని బతకాలంటే ఆవూళ్ళో అన్నిటికీ రాజీపడాల్సిందే. నిర్బంధం భరించలేక బతుకుతో రాజీపడి సంగంతో తెగతెంపులు చేసికొన్నా బొందయ్యను వూరిదొరలు పోలీసులు ఏ గతి పట్టించారో నర్సయ్య కళ్ళారా చూసి ఆబతుకుబతకద్దు అనుకొన్నాడు. సంగంతో తెగతెంపులు చేసికొన్నా పోలీసులు దొరలువూర్కోలేదు. సంగపోల్లజాడలు చెప్పుమని ఎవరెవరువచ్చి కల్సిపోయేటోల్లని నిర్బంధించారు.

ఏవో కొన్నిపేర్లు, సంగపోల్లు రెండు మూడుసార్లు హెచ్చరించినా పోలీసుల (బాధ)కు మళ్ళీ చెప్పడంతో సంగపోల్లు కూడా బొందయ్యకు దేహశుద్ధి చేయక తప్పిందికాదు. అందులో నర్సయ్య ప్రధానపాత్రధారి. చూస్తూచూస్తూ ఆబతుకు బతకాలంటే అసహ్యంగావుంది.

690

యూజీకి పోవాలని వున్నా ఎందుకో తండ్రిమాటలు నర్సయ్యను ఆకట్టు కొంటున్నాయి. అందువల్ల ఆలోచనలు మరోవైపుతిరిగాయి. ప్రస్తుతస్థితిలో పెళ్ళి చేసికొని బతకాలంటే ఆవూరు వదిలిపెడితేనే సాధ్యం. రెండుపంటలు పండే పది హేనుగుంటల పొలం, అయిదుగజాల యిల్లువదిలి ఎందుకు బికారిలాగా బతకాలి? పొలం యిల్లూ అమ్ముకొని వూళ్ళు తిరగాల్సిన గతి ఏంపట్టింది? పొలం యిల్లుతో పాటు పెళ్ళిచేసుకొని సగౌరవంగా రాజీపడకుండా ఆవూళ్ళోనే ఎందుకు బతక కూడదు? ఎవడికేం అన్యాయంచేశాడని?

ఎండకాలం ఎండిపోయేకుంటలో జగన్‌రావు శనగవేసికొంటుంటే ప్రస్తుతం పోరాడి ఆ యిరవై ఎకరాలలో శనగను సంగపోల్లే వేసుకొంటున్నారు.

రంగారావు తనయని చెప్పుకొని ఎన్నేళ్ళనుంచో అనుభవిస్తున్న చింతలు సంగం పోరాటంచెయ్యడంతో, - ల్యాండు రికార్డు, సర్వేవాళ్ళ కొలతల్లో అవి ప్రభుత్వజాగాలో వున్నాయని తేలడంతో అప్పటినించి సంగమే అనుభవిస్తున్నది. తమవూరికి ఆర్టీసిబస్సు నడిపేందుకు ఉద్యమించి సాధించుకున్నారు.

శిథిలావస్థలోవున్న ఆవూరిమట్టిరోడ్డును కంకరరోడ్డుగా మార్చాలని రెండేళ్ళుగా పోరాడితే ఇటీవల బడ్జటు మంజూరైంది.

వెంకటాద్రివుకే ఆ కాంట్రాక్టు దొరికింది. వచ్చినలాభంలో నాల్గోవంతు సర్పంచుకు యిచ్చేపూచీమీద సర్పంచే వెంకటాద్రివుకు కాంట్రాక్టు వచ్చేట్టుచేశాడని కొందరు చెవులుకొరుక్కున్నారు.

ఎవరైనా మాకొక్కటే అని బయటివాళ్ళని రాకుండాచూసి తామనుకున్నంత కూలిని సాధించుకుని సంగపోల్లు ఆరోడ్డుకోసం పనిచేశారు.

రోడ్డు వెడల్పును రికార్డులోకన్నా ఒక అడుగు తగ్గించిపోయడం, కంకరమీద రోడ్డురోలరు తిప్పకుండానే మట్టిపోయడంతో గొడవమొదలైంది. నాలుగురోజుల్లో గొడవచల్లారింది కాని మరో కేసుపెరిగింది.

సర్పంచు దొంగలెక్కల్ని నిలదీయడంతో గ్రామసభలో జరిగిన అల్లరికి తిరిగి పోలీసు క్యాంపు తెప్పించాడు సర్పంచు. పోలీసులకు దొరికితే పెట్టే చిత్రహింసల బాధవల్ల సంఘం బాధ్యతలదృష్ట్యా పారిపోయినవాళ్ళల్లో నర్సయ్య ఒకడు.

ఉద్యమంలో యింతదూరంసాగిన తానువెనకడుగువేసినా, ఆగిపోయినా, ఎలా వుంటుంది? నేడు గొప్పగా కీర్తిస్తున్నవాళ్ళే రేపువెక్కిరించకమానరు.

ఒక్కక్షణం ఉద్యమంమీద కోపంవచ్చింది. 'వానియవ్వ! పోరాటం మొదలు పెట్టింది కష్టాలుపోవుటానికా పెరుగుటానికా! తనకైతే కష్టాలు పెరుగుతనే వున్నయి గాని తరుగుతలేవు' అన్పించిందా క్షణం.

మరోక్షణం అలాంటి ఆలోచన తనమనస్సులో ప్రవేశించినందుకు పశ్చాత్తాపం పొందాడు.

పోరాటం చేయకపోతే జగన్‌రావుపొలంలో తమపొలంకలిసేది. వాడిచ్చిన పైసలు ఏదోకర్చుకు పుట్నాల్లా ఎగిరిపోయేవి. రెండేళ్ళనించి కుంటలో శనగవేస్తే యాభయికిలోలు తన తండ్రిపంతుకు వస్తున్నాయి. ఈ చిన్న చిన్నలాభాలకన్నా పెద్ద లాభం ఒకటి జరిగింది. తామంతా తలెత్తుకుని ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా నిలబడ గలుగుతున్నారు. తమసంఘం పలుకుబడి సాంఘిక హోదాపెరిగి దొరలపలుకుబడి తరిగింది. ప్రస్తుతం చిన్నచిన్నవి చాలా సమస్యలుగా రూపుదాల్చకముందే పరిష్కరింపబడుతున్నాయి. అదంతా సంగంవల్ల ఒనగూడిన ఆత్మస్థైర్యంయొక్క ప్రత్యక్ష ఫలితాలు కాదా! సంగమే లేకపోతే ఈవూరు యిలావుండేదా! అంతెందుకు? సర్సిగాడు సర్సయ్యా అని దొరలతో పిలువబడేవాడేనా!

ఉద్యమాన్ని కోపగించినందుకు మనసులోనే తప్పయిందని చెంపలేసుకున్నాడు సర్సయ్య. త్యాగాలులేకుండా కష్టాలులేకుండా పోరాటం విజయవంతంకావడానికి యిదేమైనా వల్లేరుమీది బండినడకనా? తనకు ధైర్యంచచ్చిగాని, ఎంతపోరాడితే అంతేగదా సాధించేది! సంగం ప్రయోజనాలకోసం పనిచేయాలనుకున్నపుడు వ్యక్తి గత స్వార్థం ఎవరైనా సాధ్యమైనంత వదులుకోవాల్సిందేకదా! కష్టాలు తప్పవిపరేకదా!

రాజక్క చెప్పినట్టు పవికిపోతే మంచిదేమో. కాని బావతో బావుల్లో పూడిక తీయడానికి పౌరుషానికి వెళ్ళినా పోలీసు చిత్రహింసలు తిన్నశరీరం సహాకరించక పోవచ్చు.

అసలు వూళ్ళోంచి పారిపోకుండా ఉద్యమాన్ని నిర్మించనేరాదా! పోలీసులు రావడం పారిపోవడం ఈపాతపద్ధతిని అధిగమించే మార్గమే లేదా! లేనపుడు వున్న నలుగురు దొరల్నిరికి పారిపోతే పూరిపీడానైనా వదులుతుందిగదా!

692

అన్న అనుమతిస్తే ఎన్నడోరాలిపోదురు ఈ నలుగురు. అసలు అన్నలు యిలా ఎందుకు తయారైనారు? పూర్వం ఎక్కడపడితే అక్కడ ఖతంఖతం చేసేవాళ్ళు! ఇపుడేమొ మనలను ఎంత తన్నినా ఎన్ని పుల్లెందులపాలుజేసినా ఓపిక! ఓపికపట్టండి అని అంటున్నరెందుకు? అన్నల్లోగూడా ధైర్యంసన్నగిల్లిందా ఏంది! ఎక్కన్నో ఎవలనో ఖతంచేసినట్టూ, కాలుసెయి తీసేసినట్టు, వార్తలస్తున్నయిగని యిక్కడెం దుకు చేయద్దు?

వాడుచస్తే అట్లాంటోడు మళ్ళీ ఒకడు తేలుతాడు అనిచెప్తాడు అన్న గట్లంటె గక్కడెందుకు ఖతంచేసిన్రి అంటె వర్గశత్రువు ప్రవర్తనసుబట్టి అక్కడ తప్పలేదు కాబట్టి చేసిన్రి అంటడు.

మల్లకొత్తోడు తేలెదాక వాళ్ళకు ఎంతనయం. మేం మాత్రం ఎప్పటికి పాత వాళ్ళతోనే గిట్లనే సచ్చేదాకకొట్లాడుడా? అంటె అన్న నవ్వి వూకుంటడు.

అన్నమీదికి ఆలోచన పోవడంతో ఈవారం రోజుల్నుంచి అన్నను కలిసే ప్రయత్నం చేయనందుకు తనవల్ల పొరపాటు జరిగినట్టు కించపడిపోయాడు. తన ఆలోచనతనదే కాని అన్న ఆలోచన విన్నవాడుకాదాయె. ఇప్పటికైనా అన్నసుకలిస్తే బాగుండు.

తాను ఇక్కడినుంచి ఎక్కడికని వెళ్ళికలుస్తాడు. అన్ననే ఇక్కడికిరావడానికి అడ్రసు ఎలా తెలుస్తుంది? పగటినిద్రపట్టక ఆలోచనలతో అటూయిటూ పొర్లాడు.

'నర్సన్నవున్నడా'

ఎవరో అక్కను అడగడంతో లేచికూర్చున్నాడు. సమ్మయ్య. అన్నవెంట వుంటాడు తాను తనమనసులో అనుకున్నదే తడవుగా కన్పించడంతో పొంగిపొర లిన సంతోషంతో సమ్మయ్యను కౌగలించుకున్నాడు. తననికలవడానికి అన్న మూడు రోజుల్నుంచి గాలిస్తున్నాడని తెలిసాక అన్నపై అభిమానం మరింత పెరిగింది.

అలా మాట్లాడుతుండే రాజక్క సమ్మయ్యని అన్నంతినుమంది తిన్నానని అన్నా వదల్లేదు రాజక్క 'నావంతుకి సద్దిగట్టియ్య తొవ్వలదింట' అని నవ్వుతూ అంటే ఆమాటమీదే విస్తట్లో సద్దికట్టింది.

సద్దితీసుకుని సమ్మయ్య, నర్సయ్య బయటికి నడిచారు. ఓచోట కరెంటు పంపు పక్కనున్న చెట్టునీడన అన్న - అన్నవెంటవుండే మరోఅతను అచ్చయ్యనవ్వుతూ పలకరించారు.

693

ఆ అన్నం అన్నా లచ్చయ్యా చెరికొంత తిన్నారు. మొత్తం విషయం తెలిసినా మళ్ళీ నర్సయ్య నోటినించివిన్నాడు అన్న. ఏంచేస్తేబాగుంటుందో తన అభిప్రాయం తెలిపాడు నర్సయ్య.

అన్నీ విన్నాడు అన్న.

'అయితే ఒకల్లదో, యిద్దరియో కాల్లుసేతులన్న తీసేస్తెనే తిక్కకుదురు తదంటవు' అడిగాడు అన్న.

అవునన్నాడు నర్సయ్య

లాలనగాచెప్పాడు అన్న 'పిడుక్కు బియ్యానికి ఒకటేమంత్రం అంటెఎట్లా? శతృవు మనఎడల ప్రవర్తించే తీరునుబట్టి మనఎత్తుగడలు నిర్ణయించుకొంటాము. శతృవుప్రవర్తన మనని ఆ పరిస్థితిలోకి నెట్టితే అట్లనేచెయ్యాలె మనవూరి విషయానికస్తే ఇది తప్ప వేరేమార్గం లేదంటవా! మునుపటికీ యిప్పటికీ మనవూరి దొరలు ఎంత మారిన్రు! అట్లని మంచోల్లని అంటలేము. శతృవు పిరికితనంతో ఒకోసారి మరీ పిచ్చిగా నిర్బంధం తీవ్రతరం చేస్తాడు. అట్లా పెరుగుతున్న నిర్బంధాన్ని వారిచేతే తగ్గించే ఉపాయాలు ఎత్తుగడలు పద్ధతులు అనుసరించాలె మనం.

ఇప్పటికే మనవూరివాళ్ళు కోర్టులచుట్టూ తిరిగి తిరిగి, విసిగిపోయిన్రు. అప్పులపాలయిన్రు. వ్యవసాయం కుంటుపడుతున్నది. ఈ స్థితిలో ప్రస్తుతం ప్రతీకారం తీర్చుకునుడు కూడా ముఖ్యమే.

సాంఘికంగానే గాక ఆర్థికంగా కూడా దిగజారిపోతున్నస్థితిలో వర్గశతృవు తనను తాను, తానుగా (వర్గశతృవుగా) యధాస్థితిలో వుండిపోవాలని నిర్బంధాన్ని ఆశ్రయించాడు. మనంవాన్ని మరింత పిరికివాన్నిచేయాలి, వారిని ఆర్థికంగా మరింత దిగజార్చాలె. అదేసమయంలో మనవాళ్ళ ఆర్థిక పరిస్థితి మెరుగు పడగలగాలి. ప్రస్తుతం మనఎత్తుగడలు ఈలక్ష్యాల్ని సాధించేవిగా వుండాలె. మనపోరాటాలు మలుపు తిరుగుతున్నాయి మన ఎత్తుగడలు కూడా ఆ క్రమంలో వుండాలె!'

ఆసక్తిగావింటున్న నర్సయ్య 'అబ్బ! గంత మంచిఉపాయాలుగూడవున్నయా! అన్నా' అని సంతోషసంభ్రమాశ్చర్యాలతో అడిగాడు.

చిరునవ్వుతో మళ్ళీ కొనసాగించాడు అన్న. 'మనపోరాటం ఎదుగుతున్నది. పోరాటప్రాంతాలు పెరుగుతున్నాయి. మనమిపుడొక బలమైనశక్తిగా రూపుదిద్దు

694

కొన్నాం. ప్రస్తుతం మనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నవాళ్ళని మనమే అదుపు చేయగలిగేస్థితిలో వున్నాం.

మనవాళ్ళు ఈదొంగకేసులతో ఈకోర్టులచుట్టూ తిరగడంవల్ల ఎంతో నష్ట పోయారు. ఈనష్టానికి దొరలేకదా బాధ్యులు! అందువల్ల ఈవకీలుఫీజులు, బస్సు కిరాయలు, పోలీసులు వసూలుచేసుకొనిపోయిన మామూళ్ళు, ఎత్తుకపోయిన సామా నులు, నిరుడు పంట కోయనీయకపోతే జరిగిన నష్టం- యివన్నీ లెక్కదీసి ఎవరివల్ల ఎంతనష్టం జరిగిందో అంతమొత్తాన్ని నష్టపరిహారంగా వారినుండి వసూలుచేయాలె. ఇది వాళ్ళమీద మనంవేసే జరిమానా! దీంతో వాళ్ళని వంగదీసినట్లూ అవుతుంది. మనవారికి ఆర్థికంగా ఎంతోకొంత వూరటదొరకడమే కాక ప్రతిసారి పారిపోయే స్థితినుండి వూళ్ళో నిలబడగలిగేస్థితి వస్తుంది. అందుకు ప్రజా పంచాయతీ నిర్వ హించండి. ఈవిషయాలన్నీ మనవూళ్ళో అందర్తో ఈవరకే మాట్లాడాను.

నర్సయ్యకు ఈ ఎత్తుగడ ఎంతో నచ్చింది. మనసులోనే లెక్కలు వెయ్య సాగాడు - కనీసం యాభైవేలైనా ఆనల్గురినుండి వసూలు కావలసివుంటాయి. కేవలం తనకొక్కడికే మూడువేలు వాపసువస్తాయి. తమకున్న అప్పుభారం మంచులా కరిగి నీరైనట్టుగా స్వేచ్ఛగా వూపిరిపీల్చాడు. యిది సాధిస్తే కొన్నాళ్ళదాకా వూరు విడిచి పెట్టిపోయే పనిలేదు. అప్పటికి అప్పులేమీ వుండవు. ఇంటిని తమ్ముడుసెట్టుకు రాగలడు. తానుసంగం పనిచేస్తూనే పెళ్ళి చేసికొని కొంతకాలమైనా తృప్తిగా వూళ్ళో వుండగలగడానికీ ఈపద్ధతి ఎంతో బాగుంది. ముఖ్యంగా తాను పెళ్ళి చేసి కోవడానికి వున్న అడ్డంకులన్నీ తొలగిపోయినట్టయి గుండెబరువుదిగిపోయి వుల్లాస పడిపోయాడు. పెళ్ళి చేసికొన్నాక కూడా మరింత బాధ్యతగా ఎందుకు సంగం పనులు చేయకూడదు? అలా ఆలోచిస్తున్నంతలో మెల్లగా అన్నమరో విషయం కదిపాడు.

'మీనాయిన్న ఒకటేపోరు. మొన్నకల్సిండు నువ్వన్నజెప్పు. ఈనికి చెయ్యంది చిన్నోనికి చెయ్యరాదాయె అనవట్టె! మరి నీవుద్దేశ్యం ఎట్లున్నది? పెళ్ళి చేసికొంటవా? .... గానడుమ హోల్‌టైమర్ (పూర్తికాలపు కార్యకర్త) నయిత నంటివి ఇట్లనేవుంటవా?! హోల్‌టైమర్ వైతవా? నీయిష్టం! నీనిర్ణయమేంటిదో చెప్తె పార్టీ నీగురించి ఆలోచిస్తది'

'నాకు కావాలనేవున్నది. కని మా నాయిన్న తోటేవచ్చింది గోస!' అన్నాడు నర్సయ్య. తన బలహీనతను తండ్రికి అంటగట్టడంగాభావించి చిన్నగా నవ్వాడు

అన్న. 'మరి పిల్లను గిట్ల జాడదీసుకున్నవ? మమ్ముల జాతదియ్యమంటవ?' అని అడిగాడు.

ఆ నవ్వు ఎందుకో తనని కత్తిలా కోసినట్టు విలవిలలాడాడు నర్సయ్య. 'నేను సంగానికి, విప్లవానికి దూరంబోవాలని చూస్తలేను. నా మనస్సునిండా పోరాటమే వున్నది. ఈవారంరోజులల్ల మా రాజక్కపూరు ఎట్ల మారిందోసూడు. ఇంకొద్ది రోజులల్ల సంగం బెట్టుకుంటరుసూడు. ఇపుడు నువ్వువోయి ఒక్కసారి కలువు వాల్లు ఎట్ల అగ్గయిమండుతరో తెలుస్తది.' తాను ఈవారం రోజులు వ్యర్థంగా గడపలేదనీ వాళ్ళని చైతన్య పరచడానికే ఈసమయాన్ని వెచ్చించాననీ ముందుముందు కూడా యిలాగే పనిచేస్తాననీ చెప్పాలని ఆరాట పడిపోయాడు, కాని చెప్పలేకపోయాడు. అయినా ఆవిషయం అన్న గ్రహించాడు.

'నిన్ను తక్కువ అంచనావేస్తున్నానని ఎందుకనుకుంటన్నవు. నిత్యం శతృవు కళ్ళెదుట కదులుతూ నిత్యం నిర్బంధాల్ని తట్టుకుంటూ నీవుచేస్తున్న పని తక్కువ పనేమీకాదు. చేయదల్చుకున్న వారు, ఏరంగంలోనైనా ఏవిధంగానైనా పనిచేయ గలుగుతారు. నువ్వు గల్లెందుకు బాధపడుతవు: పెళ్ళి చేసికోవాలనివుంటే చేసికో' సమాధాన పరిచాడుఅన్న.

'మీరెట్లంటె అట్ల!' అని భారం అన్నమీదనే వేశాడు నర్సయ్య.

అతని అభిప్రాయం చూచాయగ చెప్పాక, యిక తనకు పెద్దరికం యివ్వడం అనేది గౌరవ సూచకంగా మాత్రమే. అందువల్ల నర్సయ్య అభిప్రాయాల్ని మన్నించడమె సరైంది. అని నిశ్చయించుకున్నాడు అన్న.

'నేను నిజంగనె అడుగుతున్న! నీ మనుసుల ఎవరన్న వున్నరా! లేకపోతే నేను నీకునచ్చే పిల్లను జాడదియ్యన్నా!' చాల ప్రసన్నంగా అడిగాడు.

'నీకు బీరుపురం పోశన్నట తెల్సుగద అన్నా!'

'కామ్రేడ్ పోశన్ననా! యిపుడు జేల్లనేవున్నడు. ఆకేసుల మూడేండ్లు శిక్ష పడ్డది. తండ్రి ఎన్నడోపాయె. తల్లి ఒకతేవున్నది.'

'పోశన్న చెల్లె లక్ష్మి మంచి పిల్లనేగదా! అన్నా!'

'గట్లడుగవడ్తి వేంది? మొన్నటిదాక వచ్చి ఎక్కడ సంగం మీటింగైనా వచ్చి ఎన్ని పాటలు పాడుతుండె? ఆచెల్లెది ఎంత మంచికంఠం! ఈ నడుమ యింట్ల ఎల్తు

లేదని తల్లి ఎటు పోనిస్తలేదు. అయినా!....' అర్ధోక్తిగా ఆలోచిస్తూ ఆగిపోయాడు అన్న.

ఆమాటతో నర్సయ్య ఆందోళన పడిపోయాడు. ఏం చెప్తాడోనని ఆశ్చర్యంగా, ఆసక్తిగా అన్న కళ్ళల్లోకి చూశాడు.

పుత్తరందిక్కున దూరం నుంచి పిల్లబాట వెంట వెళ్తున్న వ్యక్తిని పరీక్షగా చూస్తున్నాడు సమ్మయ్య.

కుడిపక్కన కొద్దిదూరంలో కూర్చున్నలచ్చన్న బీడీ ఆఖరు పీల్పు పీల్చి భూమికేసిరాసి ఆసక్తిగా వారిద్దరివేపు చూశాడు. అన్న అలా ఎందుకాగి పోయాడా అని ఆలోచనలో పడ్డాడు. వారిద్దరి కులాలు వేరు. ఆవిషయమే అడ్డంకియా అని అన్నను అడిగాడు అన్నకాదని తల అడ్డంగా వూపాడు.

'గది అడ్డంకి ఎట్లయితది? గని!' అని నర్సయ్యవేపుతిరిగి 'లక్ష్మి హోల్ టైమరుగు వస్తనని పుత్తరంరాసి పంపింది. మరి నీకుతెలుపదా!' తన ఆశ్చర్యానికి అసలుకారణం చెప్పాడు అన్న.

'ఔ! నాతోటిగుడ గదే మాటన్నది....'సగర్వంగా చెప్పాలనుకుని బిడియ పడి పోయడు నర్సయ్య.

'అంటే....' ఈసారి ఆశ్చర్య పోవడం అన్న వంతైంది.

నేలకు వాల్చిన తలఎత్తి అన్నకళ్ళల్లోకి చూస్తూ 'నేనుగుడ....కాని పోలీసోల్లు దొరలు గిట్లవూర్లె వుండనిచ్చినన్ని రోజులు వూర్లె వుండుకుంటనే పనిచేద్దామను కుంటున్న. గిండ్ల ఏదన్న తప్పుంటె చెప్పునిరి సరిదిద్దుకొంట.'

నర్సయ్య మనస్సులోని దృఢదీక్షను సంపూర్ణంగా అర్థంచేసికోలేక పోయి నందుకు కొంత కించపడ్డాడు అన్న. వెంటనే తేరుకుని ఆప్యాయంగా నర్సయ్యను కౌగలించుకున్నాడు.

'హోల్ టైమర్‌గ వస్తనన్న నీమనసులోని మాట నాకుజెప్తె లక్ష్మిని చేసికొంటె మంచిగుంటదని నేనే అని వుందును. అయినా నీకు నువ్వే బాధ్యతగా అన్న ఆసర కోల్పోయిన చెల్లెను కట్నం, కులం పట్టింపులేకుంట పెళ్ళి చేసికొంటున్నవు. పోరాట క్రమంలో చితికిపోయిన కుటుంబాల్ని ఆదుకోవాల్సిన విప్లవకర్తవ్యాన్ని స్వచ్ఛందంగా